

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో..



మాజీ మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్

ఘనంగా దీపావళి వేడుకలు

దీపావళి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నివాసాలు, వ్యాపార దుకాణాలను పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించి లక్ష్మీ పూజలు చేశారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ షిరిడీసాయిబాబా దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పూజలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ మాజీ ఎమ్మెల్యే హరీష్‌రావు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

– మల్కాజిగిరి, ఉప్పల్ జోన్ బృందం



ఈస్ట్ ఆనంద్‌బాగ్ సాయిబాబా దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



ప్రత్యేక అలంకారంలో వేంకటేశ్వరస్వామి



దీపావళి సంబరాల్లో మల్లాపూర్ వాసులు



దీపావళి వేడుకల్లో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు



కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చిన్నారుల సందడి



హెచ్‌బీకాలనీలో పారిశుద్ధ్య కార్మికులకు స్వీట్లు అందజేస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్



దీపావళి వేడుకల్లో జగదీశ్వర్‌గుప్తా



గౌతంనగర్‌లో అర్చకులకు దుస్తులు అందజేస్తున్న విజయప్రసాద్‌రెడ్డి

ఏకపక్ష కూల్చివేతలు ఆపివేయాలి

రామంతాపూర్: మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టును అన్ని కోణాల్లో పునః పరిశీలించి బఫర్ జోన్‌లో పేదలకు పునరావాసం ఉపాధి తదితర సౌకర్యాలు కల్పించిన అనంతరమే ప్రాజెక్టు అమలుకు ప్రభుత్వం ముందుకు సాగాలని పర్యావరణ వేత్తలు , విద్యా వేత్తలు, సామాజిక వేత్తలు అన్నారు. ఈ మేరకు శుక్రవారం వారు విడుదల చేసిన ప్రకటనను రామంతాపూర్‌లోని మౌంట్ ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ వర్గీస్ టెక్‌నాథ్ విడుదల చేశారు. సమగ్ర మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు నివేదిక రాక ముందే ప్రభుత్వం హడావుడిగా ఏకపక్షంగా బఫర్ జోన్‌లోని పేదల నివాసాలను కూల్చివేయడం దారుణమని ఇలాంటి నిర్ణయాలను పేదల పక్షాన పోరాడే స్వచ్ఛంద సంస్థలు అడ్డుకుంటాయని వారు హెచ్చరించారు. ఈ ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో మేధాపాట్కర్, ప్రొఫెసర్ రామా మెయిల్ కొట్టే సాయి దత్త, డాక్టర్ కె.బాబురావు, సంజయ్, వెంకట్ రెడ్డి, రవి, కన్నె గంటి నిఖితతో పాటు సబర్మతి రివర్ ఫ్రంట్ ఉద్యమకారులు, పర్యావరణ వేత్త రోహిత్ ప్రజాపతి తదితరులు ఉన్నారు.

ప్రజల మనిషి వట్టికోట



మాట్లాడుతున్న వక్తలు

ఉప్పల్: ప్రముఖ రచయిత వట్టికోట ఆళ్వార్ స్వామి ప్రజల మనిషని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కాలేజీలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో వట్టికోట ఆళ్వార్ స్వామి , కృష్ణ శాస్త్రి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె. విజయ్‌కుమార్ మాట్లాడుతూ రచయితగా, ప్రచురణ కర్తగా, పాత్రికేయులుగా, ఉద్యమ కారుడిగా తెలంగాణ ప్రజా సాహిత్యానికి పునాదులు వేసిన మహనీయుడు వట్టికోట అని కొనియాడారు. తెలుగు శాఖాధిపతి జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి ఆరాధకుడిగా కృష్ణ శాస్త్రి సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవిప్రసాద్, రాజశ్రీ, యమున, శ్రీనివాసరావు, చంద్రసాగర్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం



ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

అల్వాల్: దేశానికి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ చేసిన సేవలు ఎనలేనివని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం ఓల్డ్ అల్వాల్ చౌరస్తా ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఆయన ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ రక్షణకు ప్రాణ త్యాగం చేసిన ఘనత ఇందిరమ్మకు దక్కుతుందన్నారు. ఆమె బాటలో నడవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్‌రెడ్డి, ఏ-బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, మచ్చబొల్లారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్, నాయకులు యాదగిరి, సురేందర్‌రెడ్డి, కృష్ణగౌడ్, సూర్య కిరణ్, రాజసింహారెడ్డి, బలవంతరెడ్డి, నాగేశ్వర్ రావు, నజీర్, శ్రీనివాస్‌గౌడ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.



ఈసీఐఎల్‌లో జాతీయ సమైక్యతా ర్యాలీ

కుషాయిగూడ: కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ఈసీఐఎల్ చౌరస్తా నుంచి ఎన్ఎఫ్‌సీ వరకు రెండు కిలోమీటర్ల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ అంజయ్య, ఎస్‌ఐలు వెంకన్న, సుధాకర్‌రెడ్డి, సాయిలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌జీఆర్‌ఐ వ్యవస్థాపక దినోత్సవం

ఉప్పల్: సీఎస్ఐఆర్-నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) 64వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'గ్రేట్ 2004 సునామీ-తర్వాత 20 సంవత్సరాలు' అనే అంశంపై ఏర్పాటు చేసిన సెమినార్‌లో పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొ. హర్ష కె.గుప్తా మాట్లాడారు. ముందస్తు సునామీ హెచ్చరికలు చేయడం ద్వారా ఇండియా పేరు ప్రఖ్యాతులు ప్రపంచమంతా తెలిసి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. హిందూ మహా సముద్ర ప్రాంతంలో సునామీల కోసం భారతదేశ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ఏర్పాటు అభివృద్ధికి నిదర్శనంగా నిలిచిందన్నారు.

కరీంగూడలో పౌర హక్కుల దినోత్సవం

కీసర: కరీంగూడలో కీసర తహసీల్దార్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం వాటివిలువల కోసం, రాజ్యాంగం ద్వారా లభించిన పౌర హక్కులు తదితర అంశాలపై గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కీసర ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ కొకుట్ల గోపాల్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

మేడ్చల్‌రూరల్: ప్రమాదవశాత్తు కాలుజారీ చెరువులో పడిన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఝార్ఖండ్‌కు చెందిన పప్పు కుమార్(34) మేడ్చల్ మండలంలోని బండమాదారం గ్రామ పరిధిలో ఇటాచీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం ఉదయం స్నానం చేసేందుకు గ్రామ చెరువు వద్దకు వెళ్లగా కాలు జారీ నీటిలో పడిపోయాడు. దీంతో నీటిలో మునిగి మరణించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలికి చేరుకున్న మేడ్చల్ పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

విద్యుదాఘాతంతో గేదెలు మృతి

ఘట్‌కేసర్: విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి చెందిన ఘటన ఘట్‌కేసర్ పీఎస్‌లో పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. బీబీనగర్ మండల మక్త అనంతారం గ్రామానికి చెందిన శ్రీశైలంయాదవ్ నిత్యం తన రెండు గేదెలను ఎదులాబాద్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 223, 224లో గడ్డి మేపుతుంటాడు. కాగా శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు భూమిపై పడి ఉన్న విద్యుత్ తీగలకు గేదెలు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. బాధితులు వెంటనే పోలీసులు, విద్యుత్ అధికారులకు సమాచారమివ్వడంతో ఘటన చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వ హించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే గేదెలు మృతిచెందాయని, ప్రభు త్వం తమకు నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నాడు.

ధోబీఘాట్ సమస్యను పరిష్కరించండి



తహసీల్దార్ సీతారాంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్/గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ జ్యోతినగర్ సర్వే నెంబర్-856లో ధోబీఘాట్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం తహసీల్దార్ సీతారాంతో సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చాలా ఏళ్లుగా రజకులు జ్యోతినగర్ ధోబీఘాట్‌లో తమ వృత్తిని కొనసాగిస్తున్నారన్నారు. శిథిలావస్థకు చేరిన ధోబీఘాట్ కూల్చివేసిన అధికారులు సకల సౌకర్యాలతో పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే కాలనీ వాసులు అడ్డుపడడంతో పనులు నిలిచిపోయాయని, అప్పటి నుంచి రజకులకు కుల వృత్తి చేసుకోవడం ఇబ్బందిగా మారిందన్నారు. సమస్యను వారం రోజుల్లోగా పరిష్కరించాలని లేని పక్షంలో తానే స్వయంగా ధర్నా చేపడతానని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రావుల అంజయ్య, మేకల రాముయాదవ్, జీకె.హన్మంతరావు, వంశీ ముదిరాజ్, ఉపేందర్‌రెడ్డి, రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అవగాహన



మాట్లాడుతున్న డీసీ శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేపై అల్వాల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పెంటారెడ్డి గార్డెన్‌లో ఎంటమాలజిస్ట్, ఎస్ఎఫ్ఏ, పొదుపు సంఘాలు, ఆశా వర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 6 నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలను జాగ్రత్తగా మార్గదర్శక పుస్తకంలో సూచించిన ప్రకారం నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఈ శ్రీకాంత్, ఏఎంసీ నర్సింహారెడ్డి, పీవో మధుసూదన్, ఏఈలు రవళి, వరుణ్‌దేవ్, లలిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన చిన్నారులు



చిన్నారులను అప్పగిస్తున్న ఉప్పల్ పోలీసులు

ఉప్పల్: తప్పి పోయిన చిన్నారులను ఉప్పల్ పోలీసులు క్షేమంగా కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు. వివరాలిలా ఉన్నాయి. రామంతాపూర్ నెహ్రూనగర్ ప్రాంతానికి చెందిన ప్రజాపతి కుమార్తె అల్పిత (3), కోడలు మోహిని(6) గురువారం ఉదయం ఇంటి పరిసరాల్లో ఆడుకుంటూ తప్పిపోయారు. చుట్టూ పక్కల వెతికినా ఫలితం లేక పోవడంతో ప్రజాపతి ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్రమత్తమైన ఉప్పల్ పోలీసులు ఫిర్యాదు అందిన గంటలోపే చిన్నారులు ఆచూకీ గుర్తించి తండ్రికి అప్పగించారు.

క్వారీ గుంతలో పడి యువకుడి గల్లంతు

కీసర: క్వారీ గుంతలో పడి ఓ యువకుడు గల్లంతయ్యాడు. కీసర ఇన్‌సెక్టర్ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం..సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌కి చెందిన మారుతి(26) కొన్నేళ్లుగా కీసర సమీపంలోని వన్నిగూడలో ఉన్న శ్రీనివాస క్రషర్ ఇండస్ట్రీలో సూపర్ వైజర్‌గా పని చేస్తూ కీసరలో ఉంటున్నాడు. శుక్రవారం సాయంత్రం క్రషర్ మిషన్ వద్దకు పనినిమిత్తం వెళ్లిన మారుతి శనివారం ఉదయం 6.30 గంటలకు తన మిత్రుడికి ఫోన్ చేసి తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు చెప్పాడు. అనంతరం క్రషర్ మిషన్ సమీపంలోగల క్వారీ గుంత వద్దకు వెళ్లి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న మారుతి బంధువులు, పోలీసులు క్రషర్ మిషన్ సమీపంలో వెతికగా క్వారీ గుంత సమీపంలో అతనికి సంబంధించిన ద్విచక్ర వాహనం, చెప్పులు లభించాయి. శుక్రవారం సాయంత్రం వరకు అతని కోసం బోట్లల్లో గజ ఈతగాళ్లతో తీవ్రంగా గాలించారు. అయినప్పటికీ ఆచూకి లభించలేదు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఐక్యతకు ప్రతీక సదర్



బొడ్రాయి వద్ద సదర్ ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

రామంతాపూర్: సమాజంలో ఐక్యతకు, స్నేహానికి, సంస్కృతి పరిరక్షణకు సదర్ ఉత్సవాలు దోహదపడతాయని ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి బొడ్రాయి వద్ద దీపావళి సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లభ శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదరు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన దున్న పోతులకు పూజలు చేసి వాటి విన్యాసాలను తిలకించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ చెక్కు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న సంజీవ్‌రెడ్డి

బోడుప్పల్: అనారోగ్యంతో బాధపడుతున్న 26వ డివిజన్‌కు చెందిన దాసరి సురేష్ యాదవ్‌కు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు రూ 60 వేలు శుక్రవారం బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, ఘట్‌కేసర్ మండల బ్యాంక్ డైరెక్టర్ జడిగె రమేష్‌యాదవ్, 26వ డివిజన్ ఇన్‌చార్జి రాసాల మహేష్‌యాదవ్ పాల్గొన్నారు.

సంప్రదాయానికి ప్రతీక సదర్ ఉత్సవాలు



సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

రామంతాపూర్ : సదర్ ఉత్సవాలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గురువారం రాత్రి దీపావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర యాదవ సంఘం సభ్యులు, బీజేపీ సీనియర్ నేత వల్లపు జగన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించి సదర్ ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటా సదర్ ఉత్సవాలు నిర్వహిస్తున్న జగన్ యాదవ్‌ను అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నేతలు భేతి సుభాష్‌రెడ్డి, గడ్డం సాయి కిరణ్‌తో పాటు పలువురు యాదవ సంఘం నేతలు పాల్గొన్నారు.

ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి



వల్లభాయిపటేల్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎంపీ ఈటల రాజేందర్

మల్కాజిగిరి: సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి ఎస్పీనగర్‌లోని పటేల్ విగ్రహానికి ఎంపీ ఈటల రాజేందర్,మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, నాయకులు రామక్రిష్ణ, వికె మహేష్, బాలచందర్‌గౌడ్, సునీల్‌యాదవ్, నర్సింహగౌడ్, ధనుంజయ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్పొరేటర్‌కు దీపావళి శుభాకాంక్షలు



మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్‌ను శ్రీసాయి నగర్ కాలనీవాసులు దీపావళి సందర్భంగా గురువారం శాలువాతో సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రవీంద్ర చారి, జనరల్ సెక్రెటరీ హరీందర్ యాదవ్, ప్రభాకర్ చారి.నరేంద్ర, ఇబ్రహీం,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ విద్యలతో ఆత్మ రక్షణ



మేడిపల్లి: విద్యార్థులు చదువుతో పాటు ఆత్మరక్షణ కోసం యుద్దలు నేర్చుకోవాలని సేజ్ స్కూల్ డైరెక్టర్ చిత్ర అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న సేజ్ స్కూల్ విద్యార్థులు పలు పతకాలు సాధించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, కోచ్ సాయి చరణ్‌తేజ్‌ను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్నారుల్లో దాగున్న ప్రతిభను గుర్తించి పిల్లలను ఆయా రంగాల్లో రాణించేందుకు తల్లి దండ్రులు కృషి చేయాలన్నారు. సేజ్ స్కూల్ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు,కోచ్‌లను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.